# క్రీస్తు విరోధిని గూర్చిన బోధనందలి తప్పులు

## Flaws in the Doctrine of the Antichrist

### ఉపోద్ఘాతము

ఈ పాఠము యొక్క గురి, అతని మొదటి పత్రిక యొక్క ఉద్దేశమును నెరవేర్చుట కొరకు యోహాను మర్మములను శోధించుట. అతని ప్రధాన ఉద్దేశము, వారు సర్వసత్యము కలిగి యున్నారని మరియు క్రీస్తు విరోధులు అబద్ధికులని వారిని ఒప్పించుట (1 యోహాను 1:10; 2:4). మొదటి రెండు అధ్యాయములలో అతడు క్రీస్తు విరోధి బోధలలోని తప్పులను బహిర్గతము చేసిన తరువాత, ఇప్పుడు మరియు భవిష్యత్తులో దేవునితో వారికుండు సహవాసమును గూర్చి గ్రహీతల విశ్వాసమును పునరుద్ధరించు పనికి తిరిగియున్నాడు (1 యోహాను 2:28; 3:21; 4:17; 5:14).

గ్రహీతల విశ్వాసమును పునరుద్ధరించుటకు యోహాను ఏదైతే చెప్పియున్నాడో అది నేటి క్రైస్తవులకు యేసుక్రీస్తు సువార్త. లేఖనాలు మనకు అందించు అర్థము- hermeneutics (ఇప్పుడు-ఇక్కడ) ఇదే. అసలు పత్రికనందు లేఖనములు గ్రహీత లకు ఏ అర్థమును ఇచ్చినవో, ఆ అర్థమునే ఇప్పుడు మనకూ ఇస్తాయి. దయచేసి, క్రీస్తు విరోధిని గూర్చిన చారిత్రక విశ్లేషణ కొరకు మూడవ భాగము ఉపోద్ఘాతమును పునఃపరిశీలించుము, లేఖనములు ఏ అర్థమును ఇస్తున్నాయి అను దానిని గూర్చి బైబిలు విద్యార్థుల అవగాహనను నియంత్రించుటకు మంచి వ్యాఖ్యాన పద్ధతి అవసరము. పత్రికనందు అతడు క్రీస్తు విరోధుల బోధలలోని తప్పులను పరిచయము చేయక ముందు, వాటిని పద్ధతి ప్రకారము బహిర్గతము చేయుటకు ఎన్నుకొన్నాడు (1 యోహాను 2:18-27). భూమిమీద అంత్యదినముల కాలములో క్రీస్తు విరోధులు సంఘమును ఎదుర్కొన ఎదురుచూచారు మరియు ఎదుర్కొన్నారు. ఈ పరిచయముతో పాటు, ఈ పత్రిక గత భాగమునందు అతడు ఇంతకు ముందే రుజువుపరచిన విషయమును సూచించినాడు: "వారు మన సంబంధులు కారు" 1 యోహాను 2:19. వారు దేవునితో సహవాసము కలవారమని చెప్పుకొనినప్పటికి, వారు దేవునివలన పుట్టిన వారు కారు.

క్రైస్తవులు, క్రైస్తవులని పిలువబడు వారందరూ ఆలోచించవలసిన ప్రశ్న: "నేను దేవునితో సహవాసము కలిగిఉన్నానా?" (1 యోహాను 2:9; 1 కొరింథీ. 5:11, 12; 10:12; 2 కొరింథీ. 10:17, 18). ఆత్మ సంబంధమైన విషయములకు వచ్చేటప్పటికి, "ఏమి ఉన్నదో, అది దేవుడు చెప్పినదై యున్నది." మానవ జ్ఞానమును బట్టి ఆత్మ సంబంధమైన విషయములను గూర్చి మనము మాట్లాడకూడదు. మనము వ్యక్తి గతముగా దేవునితో నిలబడుటను గూర్చి మనలను మనము పరీక్షించుకొనుట కొరకు యోహాను ఒక జాబితాను ఇచ్చియున్నాడు (1 యోహాను 2:3-6, 29; 3:14, 24; 4:6, 13; 5:2, 18) "యేసు మూలరాయిగా మరియు అపొస్తలుల బోధలను వారి పునాదిగా" కలిగి అభివృద్ధి చెందని మత గుంపులన్ని యోహాను "పరిశీలనా పట్టిక"ను చదువవలసియున్నది రోమా 9:33; 1 కొరింథీ. 3:10, 11; గలతీ. 1:6-9 చూడండి. లేఖనముల అర్థమును మనము నిర్ణయించుట, సరియైన వ్యాఖ్యాన పద్ధతిలో నియంత్రించబడుటలో తప్పిపోవుట సంఘములని "పిలువబడే" గుంపులను ఉత్పత్తి చేసింది. "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యమువలన నాయందు విశ్వాసము ముంచు వారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను" (యోహాను 17:20, 21) అను యేసు ప్రార్థనకు బదులు ఇలా జరుగుతుంది.

రెండు, మూడు, నాలుగు పాఠములలో మనము వివరముగా అధ్యయనము చేసిన బోధలను యోహాను బోధించినాడు. క్రీస్తు విరోధుల బోధయైన డొసెటీజమ్‌లోని తప్పులను బహిర్గతము చేస్తు అతడు ఈ గొప్ప సత్యములను, కృపలను పొందు పరిచినాడు. జీవితమును గూర్చిన బోధలు, కృప, ప్రేమలను గూర్చి అతడు చెప్పిన సందర్భములో ఈ పాఠమునందలి అతని శైలిని లేక "ఆలోచనా సరళిని" మనమర్థము చేసికొందము. పత్రికనందలి కదలికకు సంధింపబడి ఉండుటలో మనకు సహాయ పడునట్లు ఉపోద్ఘాతములో చెప్పబడిన "మార్పుచెందు మాటలను" దయచేసి గమనించండి. మనము యోహానుతో కలసి ఆలోచన నుండి ఆలోచనకు కదలుటకు సహాయపడుటకు అవి మన సాధనములు. గ్రంథకర్త శైలితో మనము కలసి నడచునట్లు జాగ్రత్తగా చూచుకొనుట, పత్రిక చదువుటలో ప్రాముఖ్యమైన సూత్రము.

### పాఠము

యోహాను నిర్వర్తించవలసిన పని ఒకటున్నది. అతని సందేశము "చిన్నపిల్లలారా" అనువారికి న్యాయబద్ధముగా ఉన్నది. "మీరు సమస్తము ఎరిగిన వారై, దేవునితో సహవాసము కలిగినవారు" 1 యోహాను 2:1, 20, 24 చూడండి. అతనివలె ఇతర మనష్యుల ద్వారా వారికి ఏమైతే బోధింపబడి ఉన్నదో దానియందు దేవుని పిల్లలలో విశ్వాసమును పునరుద్ధరించుట అతని పని (1 యోహాను 5:14). అతని సందేశము పరిశుద్ధాత్మ ద్వారా యేసునుండి వచ్చినది. ఆ విధముగా అతడు, "అయితే మీరు పరిశుద్ధాత్మవలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు," అని వివరించినాడు. Chrisma అను గ్రీకుమాట నుండి "అభిషేకము" అనుమాట తర్జుమా చేయబడింది. దానియేలు 9:25, 26లో అలాంటి హెబ్రీ మాటే "క్రీస్తురాక"ను సూచిస్తు వాడబడినది. పరిశుద్ధాత్ముడు, వారి మనస్సులు తెరచి సత్యమును గూర్చి మరియు దేవుని రాజ్యములో వారి

పాత్రను గూర్చి అర్థము చేసికొను ప్రత్యేక శక్తిని ఇచ్చాడని యోహాను చెప్పలేదు. పరిశుద్ధాత్ముడు, యోహాను మరియు అపొస్తలులుగా ఉండుటకు యేసు తర్ఫీతు ఇచ్చిన ఇతర శిష్యుల మనస్సులను తెరిచియున్నాడు (లూకా 24:45). సహోదరులకు ఇది సంభవించినట్లయితే, వారు కచ్చితముగా క్రీస్తు విరోధిని గుర్తించు సామర్థ్యము కలిగియుండే వారే; అట్లయితే, యోహాను పత్రిక అవసరమై యుండెడిదికాదు. అయినప్పటికి, పరిశుద్ధాత్మ సహాయము పొందినవారి ద్వారా వారికి బోధింప బడినది (యోహాను 16:12-15; హెబ్రీ. 2:3, 4).

క్రీస్తు విరోధుల బోధనందలి తప్పులను కప్పుటకు యోహాను తన వ్యూహరచనలో "అయితే (యెడల) (ఒప్పుకొనునో, ఒప్పుకొనదో)" అను షరతులతో కూడిన ప్రత్యయ మును వాడినాడు. క్రీస్తు శరీరధారిగా వచ్చుట కేవలము "అలా కనిపించినది" అని వారు చెప్పుకొనియున్నారు (1 యోహాను 4:2, 3). దయచేసి, 1 యోహాను 1:5 నుండి 2:6 వరకు చదివి, "సంఘటన యందు," లేక "ఆ షరతుతో" అను వాక్యమును "అయితే" (యెడల)ను పెట్టి వ్రాయండి, క్రీస్తు విరోధుల తప్పు బోధలను బహిర్గతపరచు పనిలో యోహాను "అయితే" (యెడల)ను ఈ విధముగా వాడియున్నాడు. **"దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు"** 1 యోహాను 1:5 అను ప్రకటనతో యోహాను తన వ్యూహమును ప్రారంభించినాడు. ఆ తరువాత అతడు గ్రహీతలను "సహవాసము" అను అంశమువైపు త్రిప్పినాడు. ఈ పత్రికలో సహవాసము అని తర్జుమా చేయబడిన Koinonia అను గ్రీకు మాట యొక్క ప్రత్యేకతను క్రైస్తవులు అర్థము చేసికొనవలెను. క్రైస్తవుల ప్రయత్న ములన్నిటిలో ఇది అదే అర్థమును కలిగియున్నది. "కొరింథీ యులకు వ్రాయబడిన పత్రికలు" అను పేరుగల నా పుస్తకమునందు నాలుగవ భాగము, అయిదవ పాఠమును దయచేసి చూడండి. నా వెబ్సైట్‌నందు ఈ పుస్తకమును ఇంగ్లీషు మరియు తెలుగు భాషలలో కనుగొనవచ్చును. www. kingdomofchrist.info

దేవునితో "వెలుగునందలి సహవాసము" యొక్క పరిస్థితులు మరియు దీవెనలను ఆలో చించిన తరువాత, మనము క్రీస్తు విరోధి అంశమునకు మళ్ళుదము. దేవుని చిత్తమును నెరవేర్చుటకు యేసుక్రీస్తు సంసిద్ధతను బట్టి, యోహాను గ్రహీతలు మరియు ప్రస్తుత కాలపు విశ్వాసులైన క్రైస్తవులు అదే దీవెనను ఆనందించవచ్చును (మార్కు 14:36).

1 యోహాను 1:7. "మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును."

1:9. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల," పైన చెప్పినది ఎలా జరుగుతుందను దానిని మనము విశ్వాసము ద్వారా చూచుట కొరకు, ఈ సమయములో విశ్వాసులైన క్రైస్తవుల కొరకు యేసుక్రీస్తు యొక్క యాజకత్వము ఎలా చురుకుగా పనిచేస్తుందో యోహాను వివరించినాడు. 2:1, 2 చూడండి.

2:3. "మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగి యున్నామని తెలిసికొందుము"

2:5. దేవుని ప్రేమ మనలో నిజముగా పరిపూర్ణమాయెను

2:6. యేసు నడుచుకొనినట్లే మనము నడుచుకొంటాము.

కుమారునియందలి విశ్వాసముతో, క్రైస్తవులు తండ్రితో సహవాసము కలిగి ఉంటారు (1 యోహాను 2:23). మన గత పాపములన్నిటి పాపక్షమాపణ కొరకు బాప్తిస్మ ము పొందకముందు మనను మారుమనస్సులోనికి నడిపించునప్పటి నుండి మన హృదయములలో మన విశ్వాసము అభివృద్ధిచెందుట ప్రారంభమవుతుంది (అపొ. కార్య. 2:38; 3:19; 8:13). ఇవి క్రైస్తవుల నూతన జన్మయొక్క వరుస క్రమములు. మనమింకా తడిగా నీళ్ళు కారుతుండగనే, దేవునితో సహవాసము కొరకు బాప్తిస్మపు నీళ్ళలో నుండి బయటకు వస్తాము(అపొ. కార్య. 22:16; రోమా 6:8-11). దేవుని పిల్లలుగా క్రైస్తవుల యొక్క విశ్వాసము మన స్థాయితో జతకలుపబడుతుంది. యేసు, పౌలు మరియు ఆత్మపూర్ణులైన ఇతర మనుష్యులు దేవునిరాజ్యమును గూర్చి బోధించుచుండగా, వారి నుండి ప్రజలు ఈ సందేశమును వినియున్నారు (మార్కు1:15; లూకా 4:43; అపొ. కార్య. 19:8). యేసుక్రీస్తు రక్తము ద్వారా దేవుడిచ్చిన నూతన నిబంధననందు కూడ మన విశ్వాసమున్నది (హెబ్రీ. 8:10-12). నూతననిబంధన నందలి మన విశ్వాసము, మన మారుమనస్సు వైఖరిలో నూతన నిబంధనను అంగీకరించుటకు మనలను నడిపించినది. మనము ధర్మశాస్త్రమును మీరు జీవితము నుండి ధర్మశాస్త్ర మును పాటించు జీవితమునకు తిరిగియున్నాము. ఆ విధముగా, మన నూతనజన్మ ద్వారా, మనము"క్రీస్తునందు"దేవుని ద్వారా పుట్టియున్నాము(1 కొరింథీ. 15:22).

యేసుక్రీస్తు యాజకత్వమును బట్టి మన తండ్రియైన దేవునితో క్రైస్తవుల సహ వాసము యొక్క ఈ "క్రీస్తునందు" రాజ్యములో చీకటి ఎంతమాత్రమును లేదు. యేసుక్రీస్తు యాజకత్వమును అభినందించుట కొరకు హెబ్రీ పత్రికను మనము శ్రద్ధగా చదువవలసిన అవసరం ఉన్నది. యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తరువాత ఈ యాజకత్వమును దేవుడు కార్యకారకము చేసినాడు. స్తెఫను చూచిన విధముగానే, యేసుక్రీస్తు నేడచ్చట ఉన్నాడు. "ఆకాశము తెరువబడుటయు, మనుష్యకుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచుచున్నానని చెప్పెను" అపొ. కార్య. 7:56. యేసు మన రాజుగా, ప్రధాన యాజకునిగా పనిచేయుచున్న ఇదే దృశ్యము యోహానుకు ఇవ్వబడినది, అతడు దానిని ప్రకటన గ్రంథమునందు తెలియ జేసినాడు (ప్రకటన 5:1-14). ఈ దృశ్యమునందలి మన విశ్వాసము ద్వారా మరియు దేవుని నూతన నిబంధనవైపు

మన హృదయములను త్రిప్పుట ద్వారా, పైన చెప్పిన లేఖనముల జాబితాలో యోహాను చెప్పిన దీవెనలను మనము అనుభవిస్తాము.

మన విశ్వాసము, మన ప్రియమైన ప్రధాన యాజకునిగా యేసుకు సార్థకత నిస్తుంది. యేసు సిలువపై మరణించిన క్షణమందు మందిరములో చిరిగిపోయిన తెరవెనుక కరుణాపీఠ మున్నది. (మత్తయి 27:51; హెబ్రీ. 6:19, 20). నేడు యేసుయొక్క ఆత్మీయ యాజకత్వములో క్రైస్తవులు కలిగిఉన్న దానికి మందిర సేవ ఛాయయై యున్నది. (హెబ్రీ. 9:3-9, 23-28). యేసు మన ప్రధానయాజకుడు మరియు మన బలియైయున్నాడు. మన పాపముల కొరకు ఒక్కసారే యేసు తన రక్తమును దేవునికి అర్పించియున్నాడు (హెబ్రీ. 9:22; లేవీ. 17:11). ఈ దోషారోపణలేని పరిసరములలో మన ప్రేమలేని ప్రవర్తనకు కారణమేమిటో మనము స్వేచ్ఛగా పరీక్షించుకొనవచ్చును. మన పాపములను మనము మనతోను, మన తండ్రితోను ఒప్పుకొనినట్లయితే, మనము "యేసు నడచునట్లు నడుచుట" అభ్యసిస్తూ ఉండగా ఆయన మనలను యెడతెగక క్షమిస్తూ ఉంటాడు. మన ఉత్తరవాదిగా యేసు దేవుని సముఖమున ఉన్నాడు. ఈ సేవ కొరకు ఆయన తన్నుతాను అర్పునిగా చేసికొనియున్నాడు. "తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడు వారికి సహాయము చేయగలవాడైయున్నాడు" హెబ్రీ. 2:18.

దేవుని క్రొత్తనిబంధన యొక్క ఉద్దేశము లోకమునందలి పాపులకు క్రొత్తజన్మ నిచ్చుట. తిరిగి జన్మించినవారు, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుదురను బోధనుబట్టి "క్రీస్తు నందు" దోషారోపణలేని పరిసరాలను అనుభవిస్తారు (రోమా 4:25). మనము దేవుని ఆజ్ఞలకు విధేయత చూపి, తద్వారా యేసు స్వరూపములోనికి మార్చ బడుటకు ఈ పరిసరములు మనకను గ్రహింపబడినవి (ఎఫెసీ. 1:3-14; కొలొస్స. 1:27). దయచేసి గత పాఠమును మరల చదవండి. క్రైస్తవులుమన తండ్రియైన దేవునితో సహవాసమును అనుభవిస్తూఉండగా విశ్వాసమునందు ఎదుగుతూ మార్పుచెందిన వైఖరిని నిర్వహిస్తారు. విశ్వాసము, మారుమనస్సు అనునవి మన నూతనజన్మనందు భాగములైయున్నవి. బాప్తిస్మము యొక్క కృప, మన గత పాపములకు దేవుని కృపనందు మన భాగము (రోమా 3:23-26). దేవుడు మనలను పరిశుద్ధులుగా దృష్టించి, నీతిమంతులుగా లెక్కిస్తాడు (రోమా 5:18).

మనలో దేవుని ప్రేమ సంపూర్ణము చేయబడియున్నది. agape, ప్రేమను అభివృద్ధి పరచుకొనుట, దేవుని కుమారుని యొక్కఉన్నత గురి (లూకా 6:32-36; రోమా 6:22; 2 కొరింథీ. 3:18). మన రాజైన యేసు మనజీవనియమమైయున్నాడు; కాబట్టి, ఆయన మన "రాజు, రక్షకుడు"గా ఆయనతో మన నడక "సమస్త కల్మషమును, విజ్ఞవీగుచున్న దుష్టత్వమునుమాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించు"ట ఎలానో తెలుపుతుంది (యాకోబు 1:21). మన శీలమునందు మనము పవిత్రులమగుటకు పని చేస్తుండగా, తద్వారా మన ప్రవర్తనలో నీతిమంతులమవుటకు పనిజేస్తుండగా, సర్వహక్కులతో దేవుని కుమారులగు స్థాయి, కృప ద్వారా మన కివ్వబడినది (గలతీ. 4:4-6; 2 పేతురు 1:24). క్రైస్తవులు దేవుని కుమారులను గుర్తింపునందు ఎదుగుతారు. దేవుని కృప మరియు ప్రేమను బట్టి ఈ గుర్తింపు మనదైనది (1 యోహాను 3:1).

ఇప్పుడు క్రీస్తు విరోధి దేవునితో సహవాసమును ఎలా అనుభవించలేడో మనము తేలికగా అర్థము చేసికొనవచ్చును. వారిని అబద్ధికులుగా ముద్రవేయుటలో యోహాను వ్యూహమును మనము ఆలోచన చేయుదము.

**1 యోహాను 1:6.** "ఆయనతో కూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడచిన యెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము." యోహాను "మానవ జ్ఞానమును" బట్టి బోధలను అభివృద్ధిపరచు ప్రజలను విశ్వసించలేదు. వారు ఈ మానవ సిద్ధాంతములను అజ్ఞాన ముతో బహిరంగముగా ఒప్పుకొంటున్నారు. పౌలువలె అతను కూడ వారి ప్రత్యేకబోధలను అభివృద్ధి పరచుట కొరకు దేవుని గూర్చిన సత్యమును అడ్డగిస్తున్నారని విశ్వసించినాడు (రోమా 1:18-20). పేతురువలె యోహాను కూడ, "వారు అధికలోభులై, కల్పనా వాక్యములు చెప్పుచు, మీ వలన లాభము సంపాదించుకొందురు" అని నమ్మాడు (2 పేతురు 2:3). స్వభావరీత్యా సాతాను అబద్ధి కుడు (యోహాను 8:44). "ఇది ఆశ్చర్యము కాదు; సాతాను తానే వెలుగుదూత వేషము ధరించు కొనుచున్నాడు. గనుక వాని పరిచారకులు నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారి కంతము కలుగును" 2 కొరింథీ. 11:14, 15. అత్యధికులైన యూదా నాయకులు ధనము మరియు మహిమ కొరకు మత వ్యాపారమునందున్నారని యేసు అనుకొనినాడు (లూకా 20:45-47).

రాజకీయ మరియు జాతీయ నాయకులు, మానవ జ్ఞానము ద్వారా మతాభివృద్ధిని గూర్చి వారి తీర్పును నిలిపిపెట్టుకొనవచ్చును, అయితే, మానవ జాతి సృష్టి కొరకైన దేవుని ఉద్దేశమునకు ఈ మతములు పనిచేయవు (హెబ్రీ. 12:5-7, 28, 29). యోహాను తన మొదటి పత్రికను, "చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి" 5:21 అని ముగించినాడు. తన రెండవ పత్రిక గ్రహీతయైన "ఏర్పరచబడిన అమ్మగారిని" అతడిలా హెచ్చరించినాడు.

*యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు. అట్టివాడే వంచకుడును క్రీస్తు విరోధియునై యున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. క్రీస్తు బోధ యందు నిలిచియుండక దీనిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు;*

*ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు. ఎవడైనను ఈ బోధను లేక మీ యొద్దకు వచ్చిన యెడల వానిని మీ ఇంట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పను వద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును 2 యోహాను 7-11*

**1 యోహాను 1:8.** "మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు." యోహాను ఇప్పుడు క్రీస్తు విరోధి బోధనందలి తప్పును బయలుపరచినాడు. "ఆదామునందు" పరిపక్వత చెందిన ప్రతివ్యక్తి "మేలు కీడులను వివేచించు" సామర్థ్యము కలిగి ఉన్నారు (హెబ్రీ. 5:14). "ధర్మశాస్త్రములేని అన్యజనులు స్వాభావి కముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమై నట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దాని మీద ఒకటి తప్పుమోపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు" రోమా 2:14, 15. ఈ లేఖనములో, వారి సొంత ప్రవర్తనను గూర్చి ఒక వ్యక్తి యొక్క మనస్సు, మనసాక్షి అంతర్గతముగా పనిచేయుటను పౌలు వివరించినాడు. ప్రజలు తమ్మును తాము పరీక్షించుకొను సామర్థ్యము కలిగిఉన్నారు. కొందరు ప్రజలు, తమ అపరాధములను గూర్చి, తమ సొంత పాపములను గూర్చి, వాస్తవముగా తమ్మును తాము మోసపరచు కొను వరకు వారి హృదయములను కఠినపరచుకొనియున్నారు. వారు పాపము చేయలేదని చెప్పుకొంటారు. వారు చెడిపోయిన మనస్సు, మనస్సాక్షి కలిగి ఉన్నారు (తీతు. 1:15, 16). వారిని గూర్చి వారు ఆడు సొంత అబద్ధములను వారు నమ్ముతారు.

**1 యోహాను 1:10.** "మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు." తప్పులు బయలు పరచబడినవి. దేవునితో సహవాసము కలవాడనని చెప్పుకొను పరిపక్వత చెందినవ్యక్తి పాపపరి హారార్థబలి కలిగియుండవలెను. అతడు లేక ఆమె నాకు పాపములేదని చెప్పుకొనినయెడల వారు అబద్ధికులవ్వాలి లేక తమ్మునుతాము మోసపరచుకొను వారైనా కావలెను. అయినప్పటికి వారి ఇతర ఎన్నిక బహు చెడ్డది! పాపము లేదనివారు చెప్పుకొనినప్పుడు, వారు దేవుని అబద్ధికుని చేస్తున్నారు. "అందరి యెడల కరుణజూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు" రోమా 11:32. క్రీస్తునందు విశ్వాసమున్నదని చెప్పుకొను వ్యక్తి, నజరేయు డైన యేసే క్రీస్తని నమ్మకపోయినట్లయితే, అతనికి పాపపరిహారార్థబలి లేదు (1 యోహాను 5:6-12). యేసు ముప్పది మూడున్నర సంవత్సరముల కంటె ఎక్కువ భౌతిక శరీరములో నివసించినాడు. ఆయన అనేక గృహములలో భుజించియున్నాడు. దేవుడు మనకు ముగ్గురు సాక్షులను ఇచ్చినాడు: లేఖనములలో పరిశుద్ధాత్ముడు యేసు జీవితము మరియు మరణమును గూర్చి సాక్ష్యమిచ్చి యున్నాడు (2 తిమోతి 3:16, 17). యేసు శరీరధారిగా వచ్చినాడని సాక్ష్యమిచ్చు మిగతా ఇద్దరు నీరు మరియు సైనికుడు ఆయన ప్రక్కన బల్లెముతో పొడవగా యేసు మృత శరీరము నుండి కారిన రక్తము (యోహాను 19:34, 35; 1 యోహాను 5:7). యూదా జంతుబలులను గూర్చి చెప్పు కొనినట్లు క్రీస్తు విరోధులు చెప్పుకొనలేరు. "బయలు వెళ్లిన" క్రీస్తు విరోధులు దేవునితో సహవాసము కలదని చెప్పుకొంటున్నట్లు కనిపిస్తున్నారు (1 యోహాను 2:23). వారు దేవునితో సహవాసము కలదని చెప్పుకొంటున్నారు. కాని,"ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకును శాంతికరమైయున్నాడు" 1 యోహాను 2:2 అని నమ్ముట లేదు. స్పష్టముగా, "పరిశుద్ధుని వలన అభిషేకము"తో క్రీస్తు విరోధి మరికొన్ని సమస్యలు కలిగి ఉన్నాడు (1 యోహాను 2:20).

**1 యోహాను 2:4.** "ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు." ఈ నిర్మాణములో అతడుంచిన విషయములను పొందు పరచుటకు అతని ఆలోచనల తీగెను, "అయితే"చుట్టు ఉపయోగించినాడు. సాహిత్యము, నిర్మా ణము మరియు విషయము కలిగి ఉంటుంది. మనము విషయమునందు ఆసక్తి కలిగిఉందము. తమ సహోదరులను ప్రేమించు లేక ప్రేమింపనివారిని గూర్చిన చర్చను పరిచయము చేయుటకు అతడు 1 యోహాను 2:5లో సంకీర్ణ ఆలోచనల వరుసనందు చివరి "అయితే"ను ఉపయో గించినాడు (1 యోహాను 2:7-11). క్రీస్తు విరోధులు ఈ పత్రిక పొందిన క్రైస్తవులను ఇంకా బయటకు లాగుటకు చూస్తున్నారు (1 యోహాను 2:26). ఒకని సహోదరుని ప్రేమించు సరియైన పద్ధతి ఇది కాదని స్పష్టమవుతుంది. క్రైస్తవులు ఒకరినొకరు ప్రేమించుటకు దేవుని ఆజ్ఞకు విధేయత చూపుతారు. మనమీ ఆజ్ఞను అంగీకరించి, పాటించినట్లయితే, "మనలోనే" మనము ప్రేమను అభివృద్ధి చేసి కొంటాము. క్రైస్తవులు యేసు నడచినట్లు నడుస్తారు. "తన సహోదరుని ద్వేషించువాడు చీకటిలో ఉండి, చీకటిలో నడుచు చున్నాడు; చీకటి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసెను గనుక తానెక్కడికి పోవుచున్నాడో అతనికి తెలియదు" 1 యోహాను 2:11.

అబద్ధ ప్రవక్తలుగా బయటకు వెళ్ళిన వారిని వర్గీకరించుట కంటె ఎక్కువ చేయా లని యోహాను కోరుకొన్నట్లు స్పష్టమవుతుంది. వారి బోధలు, వారు దేవునితో సహవాసము కలిగి యున్నారని చెప్పుకొను దానితో ఎందుకు పొసగక ఉన్నావో అర్థముచేసి కొనునట్లు అతడు సంఘమునకు సహాయముచేసినాడు. యోహాను యొక్క "అయి తేల" దారము నుండి మనము గమనించవలసినదేమనగా మనతో మాట్లాడుటకు మన ప్రభువు ఈ పద్ధతిని ఉపయోగించినాడని. సంఘ ధైర్యమును కూడగట్టుటకు యోహాను పనిలో, వాస్తవ వేదాంతము, నీతి మరియు అభ్యాస ములను గూర్చినబోధలు పొందుపరచబడినవి. మరల, అనుకూల పక్షమునకు సంబంధించి

మనము చేసినట్లు, యోహాను యొక్క ప్రతికూల "పరిశీలనా పట్టిక" ప్రకారము మనలను మనము పరీక్షింప కోరుకొనవలెను. క్రిందివ్వబడిన కొన్ని ప్రశ్నలు మనలను మనము ప్రశ్నించుకొనుటకు ఉద్దేశింపబడినవి:

- నా జీవిత ప్రయత్నములన్నిటిని గూర్చి నాకు నేను యదార్థముగా ఉన్నానా? నా జీవితము దేవునితో పారదర్శకముగా ఉన్నట్లు నాకు పారదర్శకముగా ఉన్నదా?
- ఇతరుల ద్వారా వచ్చు సవాళ్ళకు నేను సిద్ధముగా ఉన్నానా? నాలో తప్పుందని ఎవరైనా సూచించినప్పుడు నాకు కోపము వచ్చినదా?
- నేను దేవుని పాపక్షమాపణ కొరకు అడిగినప్పుడు, నా పాపములను నేను ప్రత్యేకముగా పేరుపేరున ఒప్పుకొన్నానా? లేక సాధారణము చేసినానా?
- నేను దేవుని వాక్యముచదువుతుండగా, నా జీవితములో నేను సరిచేసికొనవలసిన విషయముల కొరకు నన్ను నేను పరీక్షించుకొనుటకు సహాయము చేయుమని దేవుని అడుగుతున్నానా?
- దేవుని తెలిసికొనుట కొరకు నేను లేఖనములను చదువుచున్నానా? లేక దేవుని గూర్చి తెలిసి కొనుటకు చదువుచున్నానా? దేవుని శ్రేష్టముగా ఎరుగునట్లు నేను యేసును ఎరిగి యున్నానా? తరువాత తీర్పుదినమున ఆయన నన్ను గుర్తు పట్టునట్లు ఆయన శరీరములో ఒక సభ్యునిగా ఇప్పుడు యేసు నన్నెరుగుననను నిశ్చయము నాకున్నదా? మత్తయి 7:23.
- యేసు నడచినట్లుగా నేను నడుచుచున్నానా? యేసు నడచినట్లు మరియు నడువ వలెనని నాకు బోధించినట్లు ఎంత దగ్గరగా నేను నడుస్తున్నాను?
- దేవుని ఆజ్ఞలను గూర్చి నేనెలా అనుభూతి చెందుచున్నాను?
- ఇప్పుడు యోహాను యొక్క సరళమైన ప్రశ్న: సంఘములో నా సహోదరుని నేను ప్రేమిస్తున్నానా? నేను ఎవరితో సహవాసము కలదని చెప్పుకొనుచున్నానో ఆ నా సహోదరీ, సహోదరులను నేనెరుగుదునా?

దయచేసి నన్ను క్షమించండి; పైన అడిగిన ప్రశ్నలు నన్ను నేను అడుగుకొనుట కొరకైన ప్రశ్నలు. నీవు యోహాను పత్రికలను అధ్యయనము చేసిన తరువాత నీ సొంత ప్రశ్నల జాబితాను నీవు తయారు చేసికొనవలసియున్నది. "మనలను" మనము పరీక్షించుకొనుటకు మనము దేవుడిచ్చిన సామర్థ్యము కలిగిఉన్నాము (2 కొరింథీ. 13:5). అయినప్పటికి, క్రీస్తు యొక్క శిష్యులము అనగా నేర్చుకొనువారము కానంత వరకు మనలను గూర్చిమనమడుగుకొనవలసిన ప్రశ్నలను మనమెరుగము. పైన చెప్పిన వ్యక్తిగత ప్రశ్నలతో పాటు, క్రిందివ్వబడినవి తరగతిలో చర్చించుట కొరకైనవి. బహుశా, వ్యక్తిగత ప్రశ్నలు కూడ సహాయకరముగా ఉండవచ్చును. మనము బహిరంగముగా దానిని పొందవలెను. 1 యోహాను 1:7 అర్థము చేసికొనిన ఇతర సంఘ సభ్యులతో మనము మన పాపములను ఒప్పుకొనవలెను. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను అర్థము చేసికొనని సంఘసభ్యులతో మన పాపములను చర్చించుట అవివేకమవుతుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. యోహాను మొదటి పత్రికను ఒక పత్రికలాగా అనేకసార్లు చదివిన తరువాత, మిగిలిన పత్రిక నుండి మొదటి రెండు అధ్యాయములు ప్రత్యేకముగా ఉంటాయని గమనిస్తాము. పత్రిక వ్రాయుటలో యోహాను ఉద్దేశమునకు ఆ రెండు భాగములలో ఏ భాగము బాగా పనిచేస్తుంది? అతని ముఖ్య ఉద్దేశమేమిటి?
2. యోహాను సాహిత్య సాధనముగా "అయితే" (యెడల)ను ఎక్కడయితే వాడినాడో, పెన్సిలు, పేపరు తీసికొని లేఖనముల ద్వారా పనిచేయండి. "అయితే" (యెడల)ను వాడుటలో యోహాను యొక్క ఉద్దేశమేమిటి? 1:6లోని మొదటి "అయితే" (యెడల) నుండి 2:5లోని చివరి "అయితే" (యెడల) వరకు అతని విస్తృత చర్చనందు విషయములో ప్రస్తుత కాలపు క్రైస్తవుల కొరకు యోహాను పొందుపరచిన సందేశమేమిటి?
3. దయచేసి యేసుక్రీస్తు యొక్క యాజకత్వపు "మాట దృశ్యము"ను ఇవ్వండి. ఆయన యాజకత్వమును పూర్తి చేయు తత్వము లేమి? దేవునితో క్రైస్తవులు సహవాసము నిర్వహించుటకు ప్రతి భాగము ఎలా పనిచేస్తుంది?
4. క్రీస్తు విరోధుల బోధలనందలి తప్పేమిటి? వారి ఆత్మీయ ఎదుగుదల సమస్య ఏమిటి?